విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 15, ఫిబ్రవరి 2023

విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-బుక్కపట్నం: మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ నందు పెద్దమ్మ భవాని విగ్రహ ప్రతిష్ట లో టిడిపి సత్య సాయి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ మాజీ సర్పంచ్ సాకే యశోద రాయుడుపాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ దేవత అయిన పెద్దమ్మ భవాని అమ్మ వారి ఆశీస్సులతో టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేపడుతున్న పాదయాత్ర ఎటువంటి ఇబ్బంది లేకుండా కలగాలని , రాబోయే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం గద్దె దిగి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వెన్నపూస రవీంద్రారెడ్డి గెలుపునకు కృషి చేయండి

విశాలాంధ్ర-విడపనకల్లు: మండల పరిధిలోని గడేకల్, ఎస్.తిమ్మాపురం, హంచనహళ్ గ్రామాలలో ఉన్న పలువురు పట్టుబద్రుల వద్దకు వెళ్లి వైయస్సార్సీపి బలపరిచిన పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డికి మార్చి 13న జరిగే ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి,వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించండి అని పలువురు గ్రాడ్యుయేట్స్ ను అభ్యర్థించిన విడపనకల్ ఎంపీపీ కరణం పుష్పావతి భీంరెడ్డి, మాజీ జడ్పిటిసి తిప్పయ్య, కోఆప్షన్ మెంబర్ లతీఫ్, ఎంపీటీసీలు ఓబులేష్, పుష్పావతి, సర్పంచ్లు సుశీల, పార్వతి, ఉపసర్పంచ్ పార్వతి, రాజేష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

చెత్త తరలించే వాహనము దగ్ధం

విశాలాంధ్ర-రాయదుర్గం టౌన్: పట్టణంలోని మున్సిపాలిటీ కి చెందిన చెత్త తరలించే వాహనం మంగళవారం కంపోస్ట్ యార్డ్ నందు ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదంలో పూర్తిగా దహనమైంది. మున్సిపల్ చైర్ పర్సన్ శిల్ప మాట్లాడుతూ ఉదయం చెత్త సేకరణలో భాగంగా కంపోస్ట్ యార్డనందు చెత్తను దింపుతున్న సమయంలో వాహనానికి ఉన్న సైలెన్సర్ చెత్తలో పూడుకొని పోవడంతో హుటాహుటిన మంటలు చెల్లరేగినట్లు తెలిపారు. సుమారు 20 లక్షల వరకు నష్టం వాటిల్లిందన్నారు. ఉన్నతాధికారుల దృష్టికి సమాచారం అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. అగ్ని మాపక సిబ్బంది అప్రమత్తమై మంటలను ఆర్పడానికి ముమ్మర ప్రయత్నం చేసినట్లు ప్రజలు తెలిపారు.

సైకిల్ ఫర్ హెల్త్ ర్యాలీ ప్రారంభం

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆదేశాల మేరకు మంగళ వారం కొర్రపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లో గల వెంకటాపురం మరియు రోటరీ పురం గ్రామాల నుంచి సైకిల్ ఫర్ హెల్త్" ద్వారా విద్యార్థులతో సైకిల్ ర్యాలీని డెమో భారతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఆజాదీకా అమృత మహోత్సవంలో కార్యక్రమం భాగంగా యోగా, టెలీ కమ్యూనికేషన్స్ మెడిసిన్, క్యాన్సర్ , మధు మేహం, రక్త పోటు, గుండె జబ్బుల మీద అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో "సైకిల్ ఫర్ హెల్త్" కార్యక్రమానికి అనే నూతన శ్రీకారం చుడుతున్నట్టు పేర్కొన్నారు. కేంద్రప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "సైకిల్ ఫర్ హెల్త్" అనే నూతన కార్యక్రమం గురించి వివరించారు. జిల్లాలోని ప్రతి పీ హెచ్ సీ, వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ కేంద్రాల పరిధిలో అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో త్యాగరాజు, హెచ్ ఈ ఓ పర్వీన్, ప్రధానోపాధ్యాయులు, విడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్, ఆశా కార్యకర్తలు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

అమరుల త్యాగాలు మరువలేనివి

విశాలాంధ్ర - జేఎన్టీయూఏ: పుల్వామా ఘటనలో అమరులైన సిఆర్పిఎఫ్ జవాన్లకు సేవలు మరువలేనివని కళాశాల సి.ఎస్.టీ విభాగాధిపతి డా. శ్రీదేవి పేర్కొన్నారు. మంగళవారం కళాశాలలో బ్లాక్ డే పురస్కరించుకొని అమరులైన వీరులకు ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఎన్ సి సి విద్యార్థులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో గణిత విభాగాధిపతి డా. రమేష్ రెడ్డి, ఎన్.సి.సి. లెఫ్ట్ నెంట్ డా. నవీన్ కుమార్, ఎన్.సి.సి. క్యాడెట్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతు ఇవ్వండి

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణములోని పలుచోట్ల బిజెపి, విహెచ్పి నాయకులు బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి రాఘవేంద్రకు మద్దతుగా మంగళవారం ప్రచారం నిర్వహించి పట్టభద్రులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశ్చిమ రాయల సీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాయలసీమ సమగ్రాభివృద్ధికి, శాసనమండలిలో ప్రజా గళాన్ని వినిపించడానికి, నిరుద్యోగ సమస్యలపై శాసన మండలిలో ప్రజల గొంతుకై బీజేపీ అభ్యర్థి రాఘు వేంద్ర పోరాడతామన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నీతివంతమైన పాలనను దృష్టిలో పెట్టుకొని పట్టభద్రులందరు బీజేపీ బలపరిచిన అభ్యర్థి రాఘవేంద్రకు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సింగరి లక్ష్మీనారాయణ, జిల్లా గ్రంథాలయ కన్వీనర్ పోతుల గంగాధర్ యాదవ్ ,ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రామాంజనేయులు పట్టభద్రులు పాల్గొన్నారు.

షూటింగ్ బాల్‌లో కేజీబీవీ విద్యార్థినుల ప్రతిభ

విశాలాంధ్ర-బుక్కపట్నం: రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ నందు మండల కేంద్రానికి చెందిన కేజీబీవీ విద్యార్థినిలు రాష్ట్రస్థాయి జట్టు లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల ప్రిన్సిపల్ సువర్ణ తెలిపారు. ఫిబ్రవరి 10 నుంచి 12వ తేదీ వరకు కృష్ణాజిల్లాలో రాష్ట్రస్థాయి 41వ సీనియర్ విభాగంలో పాఠశాలకు చెందిన విద్యార్థినిలు మీనా, జోష్న, హిమబిందు, పూజిత, మైత్రి లు రాష్ట్రస్థాయి జట్టులో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు గుర్తింపు తెచ్చారని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను జిల్లా షూటింగ్ బాల్ ఇన్చార్జి శివప్రసాద్, ప్రిన్సిపల్ సువర్ణ, పి ఈ టి చిన్నమ్మ, ఉపాధ్యాయులు అభినందించారు.

సైకిల్ తొక్కి ఆరోగ్యాన్ని కాపాడుకోండి

విశాలాంధ్ర-ఉరవకొండ : ప్రతి ఒక్కరూ సైకిల్ తొక్కి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని రాకెట్ల ప్రభుత్వ వైద్యాధికారి వెంకటేష్ పేర్కొన్నారు. ఆయుస్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం అమిద్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు" సైకిల్ తొక్కండి ఆరోగ్యాన్ని పొందండి" అనే కార్యక్రమం నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ సైకిల్ తొక్కడం వలన కలిగే ఆరోగ్యపరంగా, ఆర్థిక, పర్యావరణ ప్రయోజనాలను గురించి వివరించారు. రోజు క్రమం తప్పకుండా సైకిల్ తొక్కడం వలన ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయని, మధు మేహం లాంటి జబ్బులు రాకుండా కాపాడు వచ్చన్నారు. గుండె, ఉపిరి తిత్తుల, ఊబకాయం లాంటి జబ్బులు రాకుండా చేసుకోవచ్చన్నారు. యవ్వనంగా ఉండేలా కూడా ఉపయోగ పడుతుందని, పర్యావరణంలో వాయు, శబ్ద కాలుష్యం తగ్గడమె కాకుండా, త్వరగా గమ్యాన్ని చేరడానికి, ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు సైకిల్ తొక్కడం దోహదపడుతుందని తెలిపారు. ఎక్కువగా ద్విచక్రవాహనాలు వాడడంతో పెట్రోలు, డిజలు వినియోగం పెరిగి విదేశీ మరక ద్రవ్యం నిలువలు తగ్గి దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటుందని అదే సైకిల్ వాడకం వలన దేశ ఆర్థిక వ్యవస్థకు మంచి చేసిన వారు అవుతామని కావున ప్రతి ఒక్కరూ సైకిల్ తొక్కే అలవాటు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ఓ నాగ రంగయ్య,హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ఎండి షఫీ,హెల్త్ సూపర్ వైజర్ శ్రీధర్ మూర్తి,ఎంఎల్ హెచ్ పి పాల్గొన్నారు.

ప్రాజెక్ట్ ప్రపోజల్ పై సమీక్ష

విశాలాంధ్ర -జేఎన్టీయూఏ: జవహర్లాల్ నెహ్రూ సంకేతి విశ్వవిద్యాలయం డైరెక్టరేట్ అఫ్ స్పాన్సర్డ్ రీసెర్చ్ ఆద్వర్యంలో ప్రాజెక్టు ప్రపోజల్స్ ఫర్ డీఎస్పి అనే అంశంపై ఇంజనీరింగ్ కళాశాల కాన్ఫ రెన్స్ హాలు లో రీసెర్చ్ అడ్వైజర్ డాక్టర్ డి.ఆర్. ప్రసాద రాజు (రిటైర్డ్ సైంటిస్టు-జి. డి ఎస్ టి) రిసెర్చ్ సమస్యలను ఎలా అధిగమించాలి, బడ్జెట్ రూపు కల్పన మొదలగు అంశాలపై సమీక్షించారు. వివిధ స్కీం లకు ప్రతిపాదన ఎలా ఉండాలి , ఎంత మేరకు ఫండ్స్ పొందవచ్చును అని అధ్యాపకులకు వివరించారు. అధ్యాపకులు పరిశోధనల ద్వారా గ్రాంట్స్ పొందడం వలన యూనివర్సిటీ యొక్క అబివృద్ధికి ఎంతో ఉపయోగపడుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆచార్య ఆర్. పద్మ సువర్ణ , కళాశాల వైస్ ప్రిన్సిప ఆచార్య ఆర్. భవాని , ఆచార్య విశాలి , ఆచార్య వి.బి. చిత్ర , డాక్టర్ కె.యఫ్. భారతి , డాక్టర్ విష్ణు వర్ధన్ గారు, డాక్టర్ మమత , డాక్టర్ దిలీప్ కుమార్ , డాక్టర్ జె. శ్రీనివాసులు , డాక్టర్ లలిత , డాక్టర్ శివ కుమార్ , డాక్టర్ మాధవి , డాక్టర్ కళ్యాణి రాధ పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసానికి పునాది ఎన్ఎస్ఎస్

సమాజ సేవతోనే వ్యక్తిత్వ వికాసం

మెడికోల సామాజిక సేవలు అభినందనీయం

వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ మైరెడ్డి నీరజ

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: సమాజ సేవతోనే వ్యక్తిత్వ వికాసం మెరుగుపడుతుందని, మాట్లాడడంలో మెలకువలు, మంచి శరీర భాష, సత్ప్రవర్తన, మానవత్వం తో జీవనం ఇవన్నీ ఎన్ ఎస్ ఎస్ (జాతీయ సేవా పథకము) లో చేరడం ద్వారా నేర్చుకునే అవకాశం కలుగుతుందని మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ నీరజ తెలిపారు.ఎన్ఎస్ఎస్ లో చేరిన వాలంటీర్లకు ప్రిన్సిపాల్ డాక్టర్ మైరెడ్డి నీరజ, అకడమిక్ వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ షారోన్ సోనియా, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఆదిరెడ్డి పరదేశి నాయుడు తదితరులు ఎన్ఎస్ఎస్ బ్యాడ్జ్, డైరీ, ఐడెంటిటీ కార్డులను అందించి ఎన్ఎస్ఎస్ ప్రాముఖ్యతను తెలియజేశారు. మెడికల్ కళాశాలలోని సెంట్రల్ హాల్లో మంగళవారం 2కె 22 బ్యాచ్ మెడికోలకు నిర్వహించిన ఎన్ఎస్ఎస్ ఓరియంటేషన్ ప్రోగ్రాం ను ఉద్దేశించి డాక్టర్ నీరజ మాట్లాడుతూ భారత దేశంలోని కళాశాలల లో అనంత వైద్య కళాశాల ఎన్ఎస్ఎస్ లో ప్రథమ స్థానంలో ఉందని, ఇక్కడ వైద్య విద్యార్థులు చదువుతోపాటు సామాజిక సేవల లోనూ ఎప్పుడూ ముందుంటారని, రక్తదానం, చెట్లు నాటే కార్యక్రమం, పచ్చదనం పరిశుభ్రత, ఆరోగ్య అవగాహన శిబిరాలు, హెల్త్ క్యాంపులు, ఇలా ప్రతి కార్యక్రమంలోనూ ముందుంటారని తెలిపారు. డాక్టర్ వైయస్సార్ ఆరోగ్య విశ్వవిద్యాలయంలోనే ఇతర కళాశాలలకు అనంత వైద్య కళాశాల స్ఫూర్తివంతంగా ఉందనడంలో ఎటువంటి సందేహం లేదు అని తెలిపారు. ఇక్కడ ఉపాధ్యాయులు మెడికో లను చదువులో మాత్రమే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాలలో కూడా పాల్గొనేలా తీర్చిదిద్దుతున్నారు అని అన్నారు. ప్రథమ సంవత్సరంలో వైద్య విద్యార్థులు 82 మంది ఎన్ఎస్ఎస్ లో సభ్యత్వం తీసుకోవడం వారిలోని సామాజిక బాధ్యత ను తెలియజేస్తుందన్నారు. మెడికల్ కళాశాల అకడమిక్ వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ షారోన్ సోనియా మాట్లాడుతూ ఇక్కడ ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు జరుగుతున్నట్లు మరే మెడికల్ కళాశాలలోనూ జరగడంలేదని, ప్రిన్సిపల్ డాక్టర్ నీరజ మేడం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఆదిరెడ్డి పరదేశి నాయుడు, ముఖ్యంగా ఎన్ఎస్ఎస్ లో చేరిన వైద్య విద్యార్థుల వల్లే ఇది సాధ్యమైందని తెలిపారు.

ప్రభుత్వ పథకాల పర్యవేక్షణతోనే సుస్థిరాభివృద్ధి

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం: ప్రభుత్వ పథకాల అమలును ప్రతి స్థాయిలోనూ ఉద్యోగులు సరైన విధంగా పర్యవేక్షణ చేయగలిగితే సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సులభంగా సాధించగలమని ప్రభుత్వ ప్రణాళిక కార్యదర్శి జి.విజయ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం స్థానిక బళ్లారి రోడ్డునందలి ఎంవైఆర్ ఫంక్షన్ హాలులో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన మరియు స్పందన కార్యక్రమంపై జిల్లా స్థాయి ఓరియెంటేషన్ మరియు సమీక్ష సమావేశానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళిక శాఖ కార్యదర్శి జి.విజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలన్నీ సుస్థిరాభివృద్ధి సూచీలతో మ్యాపింగ్ చేయడం జరిగిందన్నారు. నాడు-నేడు, విద్యా దీవెన వంటి పథకాలతో నాణ్యమైన విద్యకు సంబంధించిన సూచీలు, సంపూర్ణ పోషణతో పసిపిల్లలు, గర్భవతులు ఆరోగ్య సూచీలు , క్లాప్ తో పరిసరాల పరిశుభ్రత సంబంధ సూచీలను మ్యాపింగ్ చేయడం జరిగిందన్నారు. ఉద్యోగులంతా తమ స్థాయిలో పథకాల అమలుపై బాధ్యతతో పర్యవేక్షణ చేయగలిగితే మెరుగైన ఫలితాలు సాధించవచ్చన్నారు. సుస్థిర అభివృద్ధి అనేది కేవలం ఒక ఉద్యోగిగా నిర్వర్తించే బాధ్యత మాత్రమే కాదని ఒక మనిషిగా ప్రతి వ్యక్తి తీసుకోవాల్సిన బాధ్యత అన్నారు. సుస్థిర అభివృద్ధి అంటే స్థిరమైన ఆర్థిక అభివృద్ధి సాధిస్తూనే పర్యావరణ పరిరక్షణ చేయడమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమం ఉద్యోగుల సహకారం వల్లే విజయ వంతమైందన్నారు. ఇతర రాష్ట్రాలు సైతం స్పందన కార్యక్రమాన్ని అధ్యయనం చేసి తమ ప్రాంతాల్లో అమలు చేసేందుకు చొరవ చూపుతున్నా యన్నారు. ప్రజల సమస్యలను తమ సమస్యలుగా భావించి ఉద్యోగస్తులు పరిష్కారాలు చూపగలిగితే స్పందన ఇంకా విజయవంతమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ అండ్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్, గ్రామ వార్డు సచివాలయాల అడిషనల్ డైరెక్టర్ భావన వశిష్ట, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి అడిషనల్ కమిషనర్ మహేశ్ కుమార్, హెల్త్ డైరెక్టర్ రామిరెడ్డి, అనంతపురము కలెక్టర్ కేతన్ గార్గ్ (ఎఫ్.ఏ.సీ), శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్, జిల్లా ఎస్పీ కాగినెల్లి ఫక్కీరప్ప, డీఆర్డీఏ పీడీ నరసింహా రెడ్డి, సీపీవో ప్రేమ్ చంద్, ఆర్డీవో మధుసూదన్, పాల్గొన్నారు

మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-ఉరవకొండ: 21వ తేదీన ఉరవకొండ నియోజకవర్గం వజ్రకరూరు మండల కేంద్రంలోని టీటీడీ కళ్యాణ మండపంలో నిర్వహించే ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వజ్ర కరూర్ జడ్పిటిసి సభ్యులు తేజేశ్వరి, కురుబ సంఘం రాష్ట్ర యూత్ అధ్యక్షులు వసకేరి రమేష్ బాబు తెలిపారు. మెగా వైద్య శిబిరానికి సంబంధించిన పోస్టర్లను మంగళవారం వజ్రకరూరులో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతారాం ఆస్పత్రి వారి సౌజన్యంతో ఎమ్మెల్సీ వై. శివరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర రెడ్డి సహకారంతో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ వైద్య శిబిరంలో ప్రధానంగా గుండె, కంటి ఆపరేషన్లు మరియు మోకాలు, భుజము, మెడకు సంబంధించిన సమస్యలకు శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైద్య పరీక్షలు కూడా ఉచితంగానే నిర్వహిస్తున్నామని, ఈ అవకాశాన్ని మండల ప్రజలందరూ కూడా పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వారు తెలిపారు. ఈ వైద్య శిబిరానికి వచ్చే వారికి మరియు ఆపరేషన్లకు సంబంధించి మిగతా సదుపాయాలు అన్నీ కూడా ఉచితంగానే అందించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ సుశీలమ్మ, వజ్రకరూరు సర్పంచ్ మోనాలిసా, సర్పంచులు కమలమ్మ, వైఎస్ఆర్సిపి పార్టీకి చెందిన సర్పంచులు ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

పుల్వామ ఘటనకు ఘన నివాళి

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని విజన్ స్కూల్లో పోలీస్ శాఖ ఏఎస్సైరామాంజినేయులు, భూపతి,పవన్ తో పాటు విజన్ హైస్కూల్ బృందం పుల్వామ ఘటన కు నివాళి అర్పించారు. 2019 ఫిబ్రవరి 14 వ తేదీన జరిగిన పుల్వామ ఘటనలో 40 మంది సెంట్రల్ రిజర్వుడ్ పోలీస్ ఫోర్స్ సిబ్బంది తమ సెలవు లను ముగించుకొని విధు లకు వెళ్తున్న బస్ పై పాకిస్తాన్ కి చెందిన ఒక ఉగ్రవాది ఆత్మాహుతి దాడి జరిపి వారి మర ణానికి కారణం కావడం విదితమే...ఈ ఘటన జరిగి నేటికీ 4 యేళ్లు అయిన సందర్భంలో విజన్ యాజమాన్యం వీర మరణం పొందిన ప్రతి సైనికునికి గుర్తుగా 40 చెట్లను తమ విద్యార్థుల ద్వారా నాటించి వాటిని సంరక్షించాలని,ప్రతి అమరునికి చిహ్నంగా ఈ మొక్కలను జాగ్రత్తగా పెంచి వాటిలో సైనిక త్యాగాలను గుర్తుపెట్టుకోవాలి అని, ఈ చెట్లను యాడికి ఏఎస్సై రామాంజినేయులు , కానిస్టేబుల్ భూపతి, పవన్ చేతుల మీదుగా విద్యా ర్థులకుఅందించి ఆర్మీ, పోలీస్ శాఖ చేస్తున్న త్యాగాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం యాడికి పోలీస్ శాఖ వారిని విజన్ స్కూల్ కారస్పాండెంట్ విశ్వనాథ్, బృందం ఘనంగా సన్మానించారు.

ఇద్దరు దారుణ హత్య

విశాలాంధ్ర-గుంతకల్లు : అనంతపురం జిల్లా గుంతకల్లు పట్టణంలోని 60 అడుగుల రోడ్డు సమీపంలో ఉన్న ల్యాండ్ లార్డ్ హేమ కోటిరెడ్డి (65) తోపాటు ఆయన కారు డ్రైవర్ షెక్షావలి(25) ని గుర్తుతెలియని దుండగులు దారుణంగా హతమార్చారు. మంగళవారం సాయంత్రం గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడి సోఫాలో కూర్చున్న హేమాకోటి రెడ్డి గొంతును పదునైన చాకుతో కోసి పరార్ అవుతుండగా అక్కడే ఉన్న ఆయన కారు డ్రైవర్ షేక్షావలి దుండగులను అడ్డుకునే ప్రయత్నం చేశాడు.దీంతో షేక్షావలి కుడివైపు పొట్టలోకి కత్తితో పొడిచిన ఆనవాళ్లు ఉన్నాయి. దీంతో అక్కడక్కడే షేక్షా కూడా మృతి చెందాడు.హుటాహుటిన సంఘటనా స్థలానికి గుంతకల్లు పట్టణ పోలీసులు డిఎస్ పి నరసింగప్ప,ఒకటో పట్టణ సీఐ రామసుబ్బయ్య ,టూ టౌన్ సీఐ గణేష్ అక్కడకు చేరుకొని కేసును విచారణ చేపట్టారు. కోటిరెడ్డి ఇంట్లో పని చేస్తున్నా వహీదా ను పోలీసులు విచారించగా కొందరు వ్యక్తులు అనే వ్యక్తి పంపించినట్లు తెలిపింది. డాక్యుమెంట్స్ పై సంతకాలు పెట్టమని కోటిరెడ్డి అడుగుతున్న దుండగులు అందుకు కోటిరెడ్డి నిరాకరించడంతో కోటిరెడ్డిని గొంతు కోసి చంపినట్లు తెలిపింది...గతంలో నుండి కోటిరెడ్డి కి సంబంధించిన ఆస్తి తగాదాలు దీనికి కారణమైనట్లు స్థానికుల సమాచారం.సంఘటన స్థలాన్ని పరిశీలించిన గుంతకల్లు శాసనసభ్యుడు వై.వెంకటరామిరెడ్డి...హేమాకోట్ రెడ్డి హత్య వార్త విన్న గుంతకల్లు ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నమూనా పరీక్ష

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: సీపీఐ అనుబంధం అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని పలు కోచింగ్ సెంటర్లలో నిరుద్యోగ యువతకు పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ మోడల్ పరీక్ష నిర్వహించారు.యువజన సమాఖ్య జిల్లా సమితి పర్యవేక్షణలో నగరంలోని సాయి గంగా ఇన్స్టిట్యూట్,తేజ కోచింగ్ సెంటర్లలో నిర్వహించిన ఈ నమూనా పరీక్షకు జిల్లా వ్యాప్తంగా దాదాపు 150 మంది యువత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్ మాట్లాడుతూ గతంలో నిర్వహించిన పోలీస్ కానిస్టేబుల్ మోడల్ పరీక్షలు యువజన సమాఖ్య రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని గుర్తు చేశారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో నూతన ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా ఉండేందుకు ఆయా సందర్భాల్లో మోడల్ పరీక్షలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. ఆక్రమంలోనే అనేక మంది అభ్యర్థుల కోరిక మేరకు పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ నమూనా పరీక్ష నిర్వహించడం జరిగిందన్నారు. కరువు జిల్లాలో పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన అభ్యర్థులు వేలకు వేలు ఫీజులు చెల్లించి కోచింగ్ సెంటర్లకు వెళ్ళలేని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తంచేశారు.అలాంటి అభ్యర్థులకు చేయూత నివ్వడం కోసమే ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో మోడల్ పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 18 లోపు మరిన్ని ప్రాంతాల్లో ఎస్సై మోడల్ పరీక్ష నిర్వహిస్తామని అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచు కోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు కార్యదర్శులు ఆనంద్ కుమార్,నాయకులు మోహన్ కృష్ణ, ధనుంజయ,దేవా, శ్రీకాంత్, లిఖిల్, సాయి తదితరులు పాల్గొన్నారు.

16న కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర-విడపనకల్లు: మండల కేంద్రంలోని 16 వతేది గురువారం నాడు విడపనకల్లు మండలానికి సంబంధించి గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, గ్రామ వలంటీర్లతో విడపనకల్లులోని సినిమా హాలు నందు ఈ ప్రత్యేక సమావేశం ఉంటుంది. ఈ సమావేశానికి ఉరవకొండ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి, యువనేత వై. ప్రణయ్ రెడ్డి హాజరువుతారు. కావున వైసాంర్సీపీ నాయకులు కూడా తప్పక హాజరు కావాలని మంగళవారం మండల ఎంపిపి కరణం పుష్పవతి భీంరెడ్డి, జడ్పీటీసీ హనుమంతు, కన్వీనర్ బసన్న, సచివాలయం మండల కన్వీనర్ భరత్ రెడ్డి, వైఎస్సార్సీపీ సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్ని కార్యక్రమం విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

హుందాయి స్టీల్ నిర్వాహకులకు సన్మానం

విశాలాంధ్ర-ఉరవకొండ: మండల పరిధిలోని చిన్న ముష్టూరు గ్రామ సమీపంలో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు హుందాయి స్టీల్ ప్రైవేట్ కంపెనీ నిర్వాహకులు డిజిటల్ లైబ్రరీ క్యాడ్ ల్యాబ్ ఏర్పాటు చేసుకునేందుకు రీడెస్ట్ కంప్యూటర్ల ఏర్పాటుకు రూ.5.61 లక్షల రూపాయలు కార్పొరేట్ సోషియల్ రెస్పాన్సిబిలిటీ ద్వారా డొనేషన్లు ఇవ్వడంతో మంగళవారం కళాశాల ఆవరణలో హుందాయి స్టీల్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ జామ్ మూన్ కిమ్ ను, మరియు కంపెనీ కార్యదర్శి ఎన్. వెంకటరమణ, ఐటి మేనేజర్ మదన్ మోహన్ రెడ్డిని , హెచ్ ఆర్ మేనేజర్ సంగీతలను కళాశాల ప్రిన్సిపల్ అష్రాఫ్ అలీ, అధ్యాపకులు సురేష్ బాబు, చంద్రం బాబు, సులోచన, ఆలీ హసన్, మోసెస్ తదితరులు ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.లు భావాని,భారతి,సిఓ భగవాన్ దాస్,ఎంపిహెచ్ ఎ ముకుందర్ వ్యాయామ ఉపాధ్యాయులు మారుతి ప్రసాద్ మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర-విడపనకల్లు: రామలింగేశ్వర స్వామి జగద్గురు పంచాచార్యుల ప్రసీదంతు బ్రహ్మోత్సవాలు విడపనకల్లు వెల్పమడుగు గ్రామం నందు జరుగును. పూజా కార్యక్రమాలు గురువారం ఉదయం గంగపూజ, స్వస్తి పుణ్యాహ, సంకన పూజా, నవగ్రహ పూజ, ఉదయం ఎనిమిది గంటలకు రామలింగేశ్వర స్వామి

రుద్రాభిషేకం, సాయంకాలం భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆశీస్సులతో శివ కుటుంబ చిత్రపటం పరమేశ్వరుని విగ్రహంతో గ్రామంలోని బ్రహ్మోత్సవం ఊరేగింపు కార్యక్రమం నిర్వహించబడనని, ఈ కార్యక్రమంలో శివదీక్ష పరులు, తెలుగు భజన సంఘ కళాకారులు సంఘం వారు, భక్తాదులు, గ్రామ పెద్దలు హాజరై స్వామి వారి ఆశీస్సులు పొందాలని ఆలయ అర్చకులు మూల మఠం మల్లికార్జున స్వామి గ్రామ ప్రజలు తెలిపారు.

నిందితుడిని అరెస్ట్ చేయాలి

విశాలాంధ్ర-కూడేరు: గుంటూరు జిల్లా తాడేపల్లి సీఎం ఇంటికి కూతవేటు దూరంలో నివాసం ఉంటున్న వికలాంగురాలును గంజాయి మత్తులో ఉన్న రాజు అనే యువకుడు వికలాంగురాలు ఇంటిలో ఒంటరిగా ఉన్నదని గమనించి ఆమె ఇంటిలోకి జొరబడి అత్యాచారం చేసి హత్య చేశాడని ఆయన అన్నారు. వి హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి పెద్దన్న విలేకరులతో మాట్లాడుతూ సీఎం ఇంటి పక్కనే కూత వేటు దూరంలోనే ఇటువంటి సంఘటనలు జరుగుతున్నయంటే మరి రాష్ట్రంలో ఉన్నటువంటి వికలాంగులు మహిళల పరిస్థితి ఏంటో ప్రభుత్వం గుర్తించాలని ఆయన అన్నారు. రాష్ట్రంలో వికలాంగులపై దాడులు, వికలాంగుల మహిళలపై అత్యాచారాలు, హత్యలు జరుగుతున్న ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకపోవడం చాలా హేయనటువంటి చర్య అని, ఇటువంటివి భవిష్యత్తులో జరగకుండా తక్షణమే గంజాయి మత్తులో ఉండి వికలాంగురాలని అత్యాచారం చేసి హత్య చేసిన రాజు అనే యువకుడిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, హత్యకు గురైన వికలాంగురాలి కుటుంబానికి ప్రభుత్వం రక్షణ కల్పిస్తూ అన్ని విధాల వారికి సహాయ సహకారాలు అందించి అండగా ఉండాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలా జరిగిగానీ పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని విహెచ్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి పెద్దన్న హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వి హెచ్ పి ఎస్ నాయకులు శ్రీరాములు, వెంకటేష్, దళిత సంఘం నాయకులు ఆంజనేయులు, సిద్దప్ప, జగన్నాథ్, అశోక్ తదితులు పాల్గొన్నారు.

పిడిఎఫ్ అభ్యర్థుల గెలుపు కోసం విస్తృత ప్రచారం

విశాలాంధ్ర -పెనుకొండ: పెనుకొండ నగర పంచాయతీ పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయంలో మరియు పాఠశాలలందు ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల అభ్యర్థి పిడిఎఫ్ తరపున ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నాగరాజు ను మరియు పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కత్తి నరసింహారెడ్డిని గెలిపించాలని నగర పంచాయతీ పరిధిలోని మరియు మండల పరిధిలోని అభ్యర్థుల తరఫున విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కత్తి నర్సింహారెడ్డి చేసిన సేవలు గురించి మరియు నాగరాజు చేసిన పోరాటాలకు ఉద్యమాల గురించి తెలియజేస్తుతూ అసెంబ్లీలో ప్రజల గళంవిప్పే నాయకులను గెలిపించుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని వారు వివరిస్తూ కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రాజేంద్ర యాదవ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు చంద్రారెడ్డి, ఏఐటీయూసీ నాయకులు శ్రీరాములు, వెంకటేశులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, స్థానిక ఏఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

చేనేతపై విధించిన జీఎస్టీని ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: చేనేత పై విధించిన జీఎస్టీని ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని, చేనేత రకాలపై పవర్ లూమ్స్ లో నేస్తున్న వారిపై క్రిమినల్ కేసులను పక్కాగా అమలు చేయాలని, చేనేత పాలసీని కూడా అమలు చేయాలని ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పోలా రామాంజనేయులు, పిల్లలమర్రి బాలకృష్ణలు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం మార్కెట్ వీధిలోని ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో చేనేతల కోసం అనేక హామీ ఇచ్చి ,అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయలేకపోవడం దారుణం అన్నారు. చేనేత పాలసీ అమలు చేస్తామని, 45 ఏళ్లకే పెన్షన్ ఇస్తామని, 50 ఏళ్ళు అయినా పింఛన్ ఇవ్వలేదని వారు ప్రభుత్వం పై మండిపడ్డారు. చేనేత కార్మికులకు ఎటువంటి ఆంక్షలు లేకుండా, పింఛన్ ఇప్పించే ప్రయత్నాలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా బ్యాంకులలో ముద్ర రుణాలు, పావలా వడ్డీ రుణాలు కూడా ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ముడిపట్ల సరుకు సరుకుల ధరలు పెరిగితే, కేంద్ర ప్రభుత్వం చూసి చూడనట్లు వ్యవహరించడం దారుణం అన్నారు. సెంట్రల్ సిల్క్ బోర్డు ద్వారా రేషన్, వార్పులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొనుగోలు చేసి,వాటిని సబ్సిడీతో చేనేత కార్మికులకు అందజేయాలని తెలిపారు. చేనేత రకాలను పవర్ లూమ్స్ లో పట్టు చీరల తయారు చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, రాష్ట్ర బడ్జెట్లో చేనేతలకు రెండు వేల కోట్లు కేటాయించాలన్నారు. చేనేత కార్మికుల ఆత్మహత్యలను నివారించాలని వారు తెలియజేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు కట్ట శివ దుర్గారావు, వీరబ్రహ్మం రాష్ట్ర సహాయ కార్యదర్శి గంగాధర్ రావు, సభ్యులు రాజు, ఓబులేసు, బషీర్ అహ్మద్, నాయకులు చౌడప్ప, అన్నం సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఇస్రో వారి స్పేస్ ఆన్ వీల్స్ ఎగ్జిబిషన్

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని కే హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు ఈనెల 16వ తేదీన భారతదేశ అంతరిక్ష నౌక కేంద్రంగా ప్రపంచ ప్రసిద్ధి పొందిన ఇస్రో సమస్త వారి సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ శ్రీహరికోట వారి ఆజాదిక అమృత్ మహోత్సవాల్లో భాగంగా స్పేస్ ఆన్ వీల్స్ అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే ప్రభాకర్ రెడ్డి, ఇస్రో డిప్యూటీ జనరల్ మేనేజర్ సి.మురళీధర్ పేర్కొన్నారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఈ ఎగ్జిబిషన్ కార్యక్రమం ఉదయం 8 నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ ఎగ్జిబిషన్లో ఫోటో గ్యాలరీ,ఇస్రో సాధించిన విజయాలు,స్పేస్ నెట్వర్క్ లో వినియోగించే యాంటినాలు, రిమోట్ స్పెన్సింగ్ సంబంధించిన విషయాలు,జిఎస్ఎల్వీ, పిఎస్ఎల్వీ, హీట్ షీల్డ్ రాకెట్లకు సంబంధించిన వివిధ రకాల నమూనాలు పట్ల అవగాహన కల్పించేందుకు ఈఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తోపాటు మున్సిపల్ చైర్మన్ లింగం నిర్మల, జిల్లా ఒకేషనల్ విద్యాధికారి రఘునాథరెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి మీనాక్షి దేవి పాల్గొంటారని తెలిపారు. అంతరిక్ష పరిశోధన పట్ల, ఇస్రో సంస్థలోని ఉద్యోగాల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు. అధ్యాపకులు జీవన్ కుమార్, రాబియా బేగం, చిట్టెమ్మ, షేక్ షమీవుల్లా, పావని, కిరణ్ కుమార్, గోపాల్ నాయక్, రామ్మోహన్ రెడ్డి, ఆనంద్, పుష్పావతి, గౌతమి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

దామోదర సంజీవయ్య సేవలు మరువలేనివి

విశాలాంధ్ర-కొత్తచెరువు: మాజీ ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య చేసిన సేవలు మరువలేనివని గ్రంథాలయ అధికారి కే జయరాం, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు ఎస్.రామాంజనేయులు తెలిపారు. ఆయన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే ఎస్సీ కాలనీలో ఆర్డిటి పాఠశాలలో ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రిగా పనిచేసే ఎనలేని సేవలు అందించారు. అట్టడుగు వర్గాల్లో జన్మించి ఉన్నత స్థాయి పదవులు అరెస్టు నుంచి నిజాయితీతో సేవలు అందించి అందరి మందనలు పొందారన్నారు. ఆయన్ని అందరూ ఆదర్శంగా తీసుకోవాలి అన్నారు. మహమ్మద్, వెంకటరమణప్ప, సుబ్రహ్మణ్యం, చెన్న రాయుడు, శ్రీనివాసులు ,అటెండర్ మునీరు పాల్గొన్నారు.

సజావుగా మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-నల్లచెరువు రూరల్: మండలకేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ రమణా రెడ్డి అధ్యక్షతన మండల సర్వ సభా సమావేశం జరిగింది. అన్ని శాఖల అధికారులు హాజరై ప్రభుత్వ పథకాలు వాటి అమలు తీరును వివరించారు. ఎంపీపీ రమణా రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలన్నారు. ఒరువాయు లోని విద్యుత్ సమస్యను ఏఈ వాగ్దేవి దృష్టికి తీసుకువెళ్ళి సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వేసవికాలంలో గ్రామాల్లో నీటి సమస్య రాకుండా ముందస్తుగా చర్యలు తీసుకోని తగు ప్రణాళికలు సిద్ధం చేసుకావాలని అధికారులును ఆదేశించారు. ఎంపిడివో శకుంతల అన్ని శాఖల అధికారులు, సర్పంచులు, యంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ వ్యాధిపై అవగాహన

విశాలాంధ్ర-చెన్నేకొత్తపల్లి: రాప్తాడు నియోజకవర్గం చెన్నేకొత్తపల్లి మండలంలోని కనుముక్కల గ్రామంలో ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ నందు మంగళవారం వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన ర్యాలీని నిర్వహించారు. గ్రామంలో విద్యార్థులచే వీధులలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు క్యాన్సర్ వ్యాధి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు సూచనలు, సలహాలను ఇచ్చి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిహెచ్ఓ సౌందర్య మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి సోకినవారు ధైర్యంగా ఉండాలని, భయపడాల్సిన అవసరం లేదన్నారు. మందుల ద్వారా రోగాన్ని నయం చేసుకొని అవకాశం ఉందన్నారు. ప్రధానంగా మద్యపానం, ధూమపానం, గుట్కా, గంజాయి వంటి వాటికి దూరంగా ఉండాలని, ఇలాంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. అలాంటి వ్యసనాలకు బానిసలు అయితే అలాంటి వారికి తప్పక క్యాన్సర్ సోకే ప్రమాదం ఉందని హెచ్చరించారు. చెడు వ్యసనాలకు బానిసలై క్యాన్సర్ వ్యాధితో జీవితాలను పాడు చేసుకోవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గ్రామ సర్పంచ్ సానే రమాదేవి, ప్రధానోపాధ్యాయురాలు పార్వతి, సిహెచ్ఓ సౌందర్య, ఎంపీహెచ్ఏ శ్రీనివాసులు,ఆశ పార్వతి పాల్గొన్నారు.

సైన్స్ ఫెయిర్‌లో రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: జిల్లా స్థాయిలో జరిగిన సైన్స్ ఫెయిర్

కార్యక్రమం లో సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగంలో శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని సంజయ్ నగర్ లోని బిఎస్సార్ మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న గౌరీ నారాయణ అనే విద్యార్థి జిల్లా స్థాయిలో మొదటి స్థానాన్ని పొంది, రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపిక కావడం జరిగిందని పాఠశాల హెచ్ఎం రాంప్రసాద్ టీచర్ పద్మావతమ్మలు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రదర్శన స్థాయికి ఎంపిక కావడం అభినందనీయమని తెలుపుతూ పాఠశాల తరఫున ఆ విద్యార్థికి బహుమతిని ప్రధానం చేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయులతో పాటు సైన్స్ ఉపాధ్యాయులు రాజేశ్వరి, నాగరాజు ,పద్మావతి, నాగలక్ష్మి, సైలజ, హనుమంతు, విజయ్ కుమార్ లు అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రత్యేక విద్యుత్‌ను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-విడపనకల్లు: విద్యుత్తు నియదారుల సమస్యలు పరిష్కారం కోసం ప్రత్యేక విద్యుత్ బుధవారం కళ్యాణదుర్గం డివిజన్ పరిధిలోని ప్రత్యేక విద్యుత్ అదాలత్ నిర్వహించబడునని ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థకు చెందిన అధికారులు మరియు సిబ్బంది అదాలత్ హాజరవుతున్నారు.విడపనకల్లు మండల వ్యాప్తంగా ఉన్న విద్యుత్ వినియోగదారుల యొక్క సమస్యలు పరిష్కారంకాని సమస్యలు రాతపూర్వ కంగా ఫిర్యాదు ద్వారా తెలియపరచి వారి సమస్యలను పరిష్కరించవల సిందిగా మంగళవారం విడపనకల్ విద్యుత్‌శాఖ ఏఈ సత్యం ప్రకటన తెలిపారు.

నివాళులర్పించిన కందికుంట

విశాలాంధ్ర-నల్లచెరువు రూరల్ : మండల పరిధిలోని పెద్ద ఎల్లంపల్లి లో టిడిపి నాయకుడు అస్వర్థ నాయుడు తల్లి నారాయణమ్మ(80) మంగళవారం తన నివాసంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కదిరి టిడిపి నియోజకవర్గ బాధ్యులు కందికుంట వెంకటప్రసాద్ స్వగ్రామంకు చేరుకొని భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివళులర్పించారు. కన్వీనర్ రాజశేకర్, మాజీ ఎంపీపీ మాబుసాబ్, మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్ అంజినప్ప,యువనాయకులు లక్ష్మిపతి నాయుడు,టిడిపి సీన ఉన్నారు.

పంట నమోదు పరిశీలన

విశాలాంధ్ర-రొద్దం: సత్యసాయి జిల్లా మండల పరిధి పెద్ద మంతూరు రైతు భరోసా కేంద్రం పరిదిలో మంగళవారం వ్యవసాయ కమిషనర్ కార్యాలయం నుండి సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం. వెంకటేశ్వర్లు, రవి పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలించడం జరిగింది. ఆయన ఈ సందర్భంగా వ్యవసాయ అధికారితో మాట్లాడుతూ పంట నమోదు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ వ్యవసాయ సహాయ సంచాలకులు స్వయంప్రభ, మండల వ్యవసాయ అధికారి నివేదిత, విస్తరణ అధికారి అంజాద్ భాష, రెవెన్యూ అధికారి నాగరాజు, రైతుల పాల్గొన్నారు.

వైద్య రంగంలో విశిష్ట సేవలు అందించినందుకు భారతీయ సేవా రత్న

విశాలాంధ్ర-కదిరి: వైద్య రంగంలో విశిష్ట సేవలు అందించినందుకు భారతీయ సేవా రత్న అవార్డు వచ్చినట్లు సేవా రత్న అవార్డు గ్రహీత డాక్టర్ సీవీ మదన్ కుమార్ పేర్కొన్నారు.మంగళవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసినసమావేశంలో ఆయన మాట్లాడుతూ కోవిడ్ సమయంలో పది వేల మందికి నిస్వార్థ సేవలు ఉచితంగా అందించడమే కాకుండా, వందమంది చిన్నపిల్లలకు ఉచితంగా గుండె ఆపరేషన్స్ చేయించడం, వందకు పైగా పేద ప్రజలకు ఉచిత మెడికల్ క్యాంపులు, రోటరీ క్లబ్ క్లబ్ ద్వారా ఎన్నో సామాజిక కార్యక్రమాలు ,నిర్వహించడం లాంటి ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి నందుకు గ్లోబల్స్ స్కాలర్స్ ఫౌండేషన్ వారి ద్వారా భారతీయ సేవా రత్న అవార్డును డాక్టర్ 2023 పద్మశ్రీ డా. ముకేష్ జీ బాత్రా చేతుల మీదుగా అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందని ఈ అవార్డు రావడానికి సహకరించిన కదిరి ప్రాంత ప్రజలకి, మిత్రులకి శ్రేయోభిలాషులకి,తోటి డాక్టర్లకి, మీడియా మిత్రులకు, రెవెన్యూ మరియు పోలీసు సిబ్బందికి మెడికల్ స్టాఫ్,రోటరీ క్లబ్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. అవార్డు రావడానికి కారణమైన నా జన్మభూమి

కదిరికి ఈ అవార్డును అంకితం చేస్తున్నానని తెలిపారు. కదిరి ప్రాంత ప్రజలకు మరింత మెరుగైన సేవ అందించాలన్న ఉద్దేశంతో మార్చి నెల నుండి వృద్ధులకి వచ్చే శుక్లము లేదా కాంట్రాక్ట్ సర్జరీలను... సాధారణ కాంట్రాక్ట్ సర్జరీలు కాకుండా లేజర్ సర్జరీ (ఫాకో) దాదాపుగా 25 వేల రూపాయల విలువగల సర్జరీని ఉచితంగా చేయడం జరుగుతుందని ఈ క్యాంపు ప్రతినెల మూడో ఆదివారము జరుగును.. క్యాంపులో పాల్గొన్న వారందరికీ ఉచితంగా రవాణా భోజన సదుపాయాలు కల్పించడమే కాకుండా సర్జరీ అయిపోయిన తర్వాత మంచి నాణ్యమైన లెన్స్ కూడా ఉచితంగా అందజేస్తామని తెలిపారు.

పర్యాటకులకు ప్రత్యేక భద్రత

విశాలాంధ్ర-లేపాక్షి: పర్యాటకులు, భక్తుల సౌకర్యార్థం కోసమే ప్రత్యేక భద్రత ఏర్పాటు చేస్తూ టూరిస్ట్ పోలీస్ కేంద్రంను ప్రారంభిస్తున్నట్లు శ్రీసత్యసాయి జిల్లా ఎస్పీ రాహుల్ దేవ్ సింగ్ తెలిపారు. మంగళవారం ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్ రెడ్డి చేత తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి వర్చువల్ విధానంలో జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం, పర్యాటక ప్రాంతమైన లేపాక్షిలో ఏపి టూరిస్ట్ పోలీస్ స్టేషన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ స్థానిక విలేకరులతో మాట్లాడుతు రాష్ట్ర వ్యాప్తంగా 21 పర్యాటక ప్రాంతాలలో టూరిస్ట్ పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేసారని, అందులో భాగంగానే లేపాక్షిలో కూడా ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ టూరెస్ట్ పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐతో పాటు నలుగురు పోలీసులు రొటేషన్ పద్ధతిలో విధులు నిర్వహిస్తు భద్రత పరంగా సేవలు అందిస్తారన్నారు. ఏదైనా ఆపద. ప్రమాదం జరిగిన సమయాలలో అప్రమత్తంగా వ్యవహరిస్తారన్నారు. భద్రతే ప్రధానంగా సేవలు అందించడం

జరుగుతుందన్నారు. వచ్చే పర్యాటకుల భద్రత, సేవాభావంపై దృష్టి సారిస్తామన్నారు. ఆపద సమయంలో భక్తులకు సహాయ సహకారాలు కూడా అందిస్తామన్నారు. లేపాక్షి దర్శనార్థం సామాన్య భక్తులే కాకుండా ప్రజాప్రతినిధులు, విఐపిలు అధిక సంఖ్యలో వస్తుంటారని.. పర్యాటకుల తాకిడి పెరిగిన నేపధ్యంలో వారందరికి పూర్తి స్థాయిలో భద్రత ఏర్పాటు చేసామన్నారు. అనంతరం లేపాక్షి అన్నదాన కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు కలిసి ఎస్పీని సన్మానించారు. ఈ కార్యక్రమంలో హిందూపురం ఇంచార్జి డీఎస్పీ యశ్వంత్, రూరల్ సిఐ వేణుగోపాల్, లేపాక్షి, చిలమత్తూరు ఎస్ఐలు మునీర్ అహ్మద్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

చేనేతలకు అండగా వైఎస్సార్సీపీ ప్రభుత్వం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: ఆంధ్రప్రదేశ్లోని చేనేత కార్మికులను అన్ని విధాల ఆదుకుంటున్నది వైఎస్సార్సీపీ ప్రభుత్వమేనని వైఎస్సార్సీపీ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే వారి స్వగృహంలో విలేకరుల సమావేశంలో మాజీ కౌన్సిలర్ ఉడుముల రామచంద్ర, మాజీ వైస్ చైర్మన్ చంద్రమూరి నారాయణరెడ్డి, కాలంగి శ్రీనివాసులు మాట్లాడుతూ చేనేతల సంక్షేమం పట్ల టిడిపి నాయకులు వాక్యాలు దుర్మార్గమైన చర్య అని తెలిపారు. టిడిపి హయాంలోనే చేనేత రంగం నిర్వీర్యమైన విషయాన్ని మరవడం సిగ్గుచేటు అన్నారు. దమ్ముంటే బహిరంగ చర్చకు సిద్ధమా? అని నాయకులు తెలుగుదేశం పార్టీ పై సవాల్ విసిరారు. వైయస్ఆర్సీపీ ప్రభుత్వంలో ఆత్మహత్య చేసుకున్న చేనేతలకు పరిహారం ఐదు లక్షలు పెంచడం చరిత్రాత్మకమని తెలిపారు. నేతన్న నేస్తం ద్వారా ఏడాదికి 24000 రూపాయలు చొప్పున నాలుగు సంవత్సరాలలో ఒక్కొక్క కుటుంబానికి 96 వేల రూపాయలు లబ్ధి చేకూర్చడం జరిగిందన్నారు. టిడిపి హయాంలో చేనేతలు సంక్షోభంలో పడి ఉపాధి లేక వలసలు వెళుతూ ఉంటే పట్టించుకున్న పాపాన పోలేదని దుయ్యబట్టారు. తెలుగుదేశం ప్రభుత్వము, వైఎస్సార్సీపీ ప్రభుత్వము చేసిన సంక్షేమ పథకాలను పోల్చుకుంటే ఎవరు న్యాయం చేశారన్న విషయం ప్రజలందరికీ తెలుసునని తెలిపారు. గతంలో చేనేతలు తరచు పెరిగిన ముడిపట్టు ధరలతో ఇబ్బందులు పడుతూ ఉంటే, రాష్ట్రంలోనే ప్రధానంగా ముడి పట్టు రాయితీ పథకాన్ని 2011లో ప్రవేశపెట్టి ప్రతి నెల ఒక్కొక్క చేనేత కార్మికునికి 600 రూపాయలు ఇవ్వడం నిజం కాదా అని ప్రశ్నించారు. 2018లో పట్టణంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి తో పాటు వైఎస్ఆర్సిపి నాయకులు

జోలిపట్టి, భిక్షాటన చేసి 37 బాధిత చేనేత కుటుంబాలకు 65 వేల రూపాయలు సాయం అందించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాగానే ఆత్మహత్య చేసుకున్న చేనేత కుటుంబాలకు 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని పెంచి, అర్హులైన చేనేతలందరికీ కూడా అందించడం జరిగిందన్నారు. చేనేతలపై జీఎస్టీని తగ్గించాలని కోరుతూ ఎమ్మెల్యే కేతిరెడ్డి, ఎంపీ గోరంట్ల మాధవ్, విజయసాయిరెడ్డి తో కలిసి ఢిల్లీలో కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ను కలిసి కృషి చేయడం జరిగిందన్నారు. అంతేకాక 100 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించి చేతి మగ్గాల వారికి ఉచిత విద్యుత్ను కూడా అందించడం జరిగిందన్నారు. ఇదంతా టిడిపి కళ్ళకు కనిపించడం లేదా అని మండిపడ్డారు. ధర్మవరంలో టిడిపి ఉనికి కోసం అసత్య ఆరోపణలు చేసి, ప్రభుత్వం పైన, ఎమ్మెల్యే కేతిరెడ్డి పైన బురద జల్లాలని చూస్తే సహించేది లేదని వారు హెచ్చరించారు. ఆదరణ పథకంలో టిడిపి నాయకులు అంతులేని అవినీతి చేసి చేనేతల పొట్ట కొట్టిన విషయం మరిచారా అని గుర్తు చేశారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్లు భాగ్యలక్ష్మి, పెనుజూరు నాగరాజు, పట్టణంలోని వార్డు కౌన్సిలర్లు, ఇన్చార్జ్ నాయకులు పాల్గొన్నారు.

వైద్యశాలలో సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర - హిందూపురం : పట్టణంలోని ఈఎస్ఐ హాస్పిటల్ ముందు సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా సందర్భంగా ఈఎస్ఐ వైద్యాధికారి ధనలక్ష్మి కి వినతి పత్రం సమర్పించారు. ఈ ధర్నాకు ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా అధ్యక్షులు జడ్పీ శ్రీనివాసులు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ హిందూపురం డిస్పెన్సరీ పరిధిలో, ఐపి మెంబర్స్ ఉండగా, మెంబర్స్ కి అనుకూలంగా వైద్యాధికారులు లేకపోవడం, మందులు సరఫరా తగ్గిపోవడం వలన కార్మికులకు అవసరమైన మందులు కావాలంటే, బయటకు రాసి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇక్కడ ఆపరేషన్లు చేయక, ఇక్కడ నుండి ప్రవేట్ హాస్పిటల్కు రెఫర్ చేస్తారు. అక్కడ వైద్యం చేయించుకొని బిల్లులన్నీ సమర్పించిననూ అమౌంట్ ఆరు నెలలైనా, సంవత్సరమైనా రావడం లేదు. ప్రవేట్ హాస్పిటల్కు కార్మికులకు ఈఎస్ఐ తరఫున వెళితే చూడడం మానేశారు. కార్మికులు అనేక ఇబ్బందులకు గురి చేస్తూ, ఈ ప్రభుత్వం కార్మికుల జీతం నుండి ఈఎస్ఐ పర్సంటేజ్ ను మాత్రం సక్రమమైన పద్ధతుల్లో కటింగ్ చేసుకొని, తమ ప్రభుత్వ ఖజానాలో నింపుకుంటున్నారన్నారు. ఈ డబ్బుని కార్మికులకు ఖర్చు పెట్టకుండా యజమానులకు పంచిపెట్టే పద్ధతుల్లో ఉందని కార్మికులు వాపోతున్నారు. గతంలో సిఐటియు కార్మిక సంఘం ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు వినతి

పత్రాలు సమర్పించిననూ, ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేకపోవడం వలనే డాక్టర్లను నియమించకపోవడం, మందులు సరఫరా చేయకపోవడం జరుగుతుందన్నారు. సీఐటీయూ అనుబంధ సంఘాలు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని రాబోయే కాలంలో ఈ సమస్యలు పరిష్కారం కాకపోతే, కార్మిక సంఘాల అన్నిటిని కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాన్ని నిర్మిస్తామని, ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు సదాశివరెడ్డి, సిఐటియు పట్టణ కర్యదర్శి నరసింహప్ప, ప్రీ ప్రికాట్ బి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు జయరాంరెడ్డి, కోశాధికారి నందీష్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మల్లికార్జున, రామచంద్ర, బాబయ్య, మూర్తి, ఆటో యూనియన్ పట్టణ కార్యదర్శి రామకృష్ణ, ఐరన్ ఫర్నిచర్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి జేబీవుల్లా, స్కూల్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి సరోజమ్మ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ ఆరోగ్య ఉచిత వైద్య సేవలు

విశాలాంధ్ర-హిందూపురం టౌన్: హిందూపురం ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆరోగ్య రథం ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందిస్తున్నారు.ఈ నేపథ్యంలో ఎన్టీఆర్ ఆరోగ్య రథం ద్వారా స్థానిక మోతుకపల్లి నందు మంగళవారం నాడు వైద్య సేవలు ప్రజలకు అందించారు, వివిధ పరీక్షలు చేశారు . ఉచితంగా మందులు పంపిణీ చేశారు. దాదాపు 300 మంది ఉచిత వైద్య సేవలు పొందారు.ఈ సందర్భంగా సోషల్ మీడియా కోఆర్డినేటర్ చంద్రమోహన్ యాదవ్ మాట్లాడుతూ ,తెలుగు తేజం నందమూరి తారకరామారావు శత జయంతి ఉత్సవాల్లో భాగంగా శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణ ఎన్ఆర్ఐ అభిమానుల సహకరంతో స్వంత నిధులను వెచ్చించి ఆరోగ్య

రథం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పేదల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా బాలయ్య పనితీరు ఉంటుందని అందుకోసం ఆయన ఉచిత కార్పొరేట్ వైద్యం అందిస్తున్నారన్నారు. ఆయన సేవలకు నియోజకవర్గ ప్రజలు కొనియాడుతున్నారన్నారు. సత్య సాయి జిల్లా మీడియా కో ఆర్డినేటర్ చంద్ర మోహన్ యాదవ్, మోతుకపల్లి సీనియర్ నాయకులు గారుక్రిష్టప్ప,సుధాకర్ రెడ్డి,చలపతి,రాజశేఖర్,శ్రీనివాసులు,నవీన్,తారక్ వ,మధు,గోవింద్, ఆనంద్ ,కన్నయ్య,గోవింద్ రెడ్డి,బెస్తకృష్ణమూర్తి పాల్గొన్నారు.

రోగుల సేవలో పాల్గొనడం అభినందనీయం

విశాలాంధ్ర-బత్తలపల్లి: రోగుల సేవలో బ్యాంకు అధికారులు వితరణ

చేయడం అభినందనీయమని ఆర్డిటి ప్రోగ్రాం డైరెక్టర్ మాంచోఫెర్రర్ అభినందించారు. స్థానికంగా ఉన్న ఆర్డీటి ఆసుపత్రికి హెచ్డిఎఫ్సి బ్యాంకు అధికారులు రూ.30లక్షలు విలువగల పరికరాలు వితరణ చేశారు. వాటిని మంగళవారం ఉదయం మంచో ఫెర్రర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కరువుకు మారుపేరైన ఉమ్మడి అనంతపురం జిల్లాలో సమస్థ ఏర్పాటు చేసి పేదలకు అందిస్తున్న సేవలు చాలా సంతోషాన్నిస్తున్నాయన్నారు. వీటికి హెచ్డిఎఫ్సి బ్యాంకు కూడా తోడ్పాటు అందించడం ఎంతో గర్వకారణమన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు బ్యాంకు సేవలు అందిస్తూ ఇలాంటి మరో ముందడుగు వేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్, చిన్న పిల్లల ఆసుపత్రి బాధ్యుడు డాక్టర్ దశరథ్, డాక్టర్ పాల్, డైరెక్టర్ సాగర్, మేనేజర్ హనుమంత్ రెడ్డి, బ్యాంకు రాయలసీమ బాధ్యుడు ప్రవీణ్ కుమార్, వెంకటచంద్రారెడ్డి, రాజారెడ్డి, యుగేందర్,వినోద్ పాల్గొన్నారు.

యోగా అసోసియేషన్ నూతన కమిటీ

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని యోగా సాధకులు సమావేశాన్ని నిర్వహించి నూతన ధర్మవరం యోగా అసోసియేషన్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ నూతన కమిటీలో అధ్యక్షులుగా గాజుల సోమేశ్వర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఆది, తిరుమలేష్, సహకార దర్శిగా నరసింహులు, సబ్ సహకార దర్శిగా ఈశ్వరయ్య, కోశాధికారిగా కట్ట రవికుమార్, డైరెక్టర్గా వెంకటేశ్వర్, దాసరి రామన్న, సుబ్బయ్య శెట్టి, నాయుడు, నాగరాజు ,దాసరి శీను, గుర్రం వేణుగోపాల్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ రెండు సంవత్సరాలు పాటు సేవలను అందించడం జరుగుతుందని నూతన కమిటీ వారు తెలిపారు.

వీర జవాన్లకు ఘన నివాళులు

విశాలాంధ్ర-పెనుకొండ: నగర పంచాయతీ పరిధిలోని తెలుగుదేశం పార్టీ

కార్యాలయం నందు మంగళవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ 2019 ఫిబ్రవరి 14 న జమ్ము కాశ్మీర్ పుల్వామా జిల్లాలో మన దేశ సిఆర్పిఎఫ్ జవాన్లపై తీవ్రవాదులు జరిపిన దాడిలో ప్రాణాలర్పించిన వీర జవాన్లు కు నివాళులు అర్పించారు, ఆమెతో పాటుగా కొల్ల కుంట అంజినప్ప, రమేష్, సర్పంచ్ శ్రీనివాసులు, సూర్యనారాయణ, శ్రీరాములు, రామకృష్ణ రెడ్డి, త్రివేంద్ర నాయుడు, అరుణ్ రెడ్డి, మారుతి, బాబుల్ రెడ్డి, కౌన్సిలర్ గీతా హనుమంతు, గోనిమేకలపల్లి ప్రకాష్, వాసుదేవరెడ్డి, వీరజన్న, చిన్న పోతన్న, ప్రసాద్, బుసప్ప, కొల్లప్ప, మద్దిలేటి, సానిపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకటేష్, మరియు ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: దేశం కోసం ప్రాణాలు వదిలిన సైనికులకు నివాళులు అర్పించడం అందరి బాధ్యత అని ఆదర్శ పార్కు వ్యవస్థాపకులు కృష్ణమూర్తి, గౌరవ అధ్యక్షులు చెన్నా ప్రకాష్, కార్యదర్శి నాగార్జున, కోశాధికారి నాగభూషణం తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగసముద్రం మారుతీ,నాగసముద్రం నాగభూషణం,సూర్య,నాగరాజు,పబ్బతి శ్రీనివాసుల తోపాటు ఆదర్శ పార్కు సభ్యులు,పిఆర్టి ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీల్లో సత్తా చాటిన విద్యార్థులు

విశాలాంధ్ర-కదిరి: జాతీయ స్థాయి కరాటే పోటీల్లో హరీష్ పాటశాల

విద్యార్థులు సత్తా చాటినట్లు కరాటే మాస్టర్ అక్బర్ అలీ తెలిపారు. నేతాజీ ఇండోర్ స్టేడియంలో జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో కదిరి హరీష్ స్కూల్ విద్యార్థులు వైట్ బెల్ట్ కటాస్ విభాగంలో 7వ తరగతి చదువుతున్న జశ్వంత్ రెడ్డి గోల్డ్ మెడల్, సాధించారు. లవన్ కుమార్, శివశంకర్ సిల్వర్ మెడల్, కుశల్ కుమార్, అభిషేక్ బ్రాంజ్ మెడల్ సాధించారు విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ యం.యస్. కిరణ్ ధ్రువీకరణ పత్రాలు, మెడల్స్ అందజేశారు.అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా ముందుండాలని, కరాటే వల్ల మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉంటారని, పిల్లలలో కాన్ఫిడెంట్ లెవెల్ ని పెంచుతుందన్నారు. కరాటే నేర్చుకోవడం వల్ల రోగ నిరోధక శక్తి కూడా పెరుగుతుందని తెలిపారు. శిక్షణ ఇచ్చిన కరాటే మాస్టర్ అక్బర్ అలీని, విద్యార్థులను ఆయన అభినందించారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని బాలుర బాలికల ప్రధాన ఉపాధ్యాయులు చిన్న కృష్ణారెడ్డి, సుమన తెలిపారు. అంతర్జాతీయ పుస్తక వితరణ దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో సమావేశాన్ని గ్రంథాలయ అధికారి ఆధ్వర్యంలో ఈ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంథాలయాల్లో చదవడం మాకిష్టం అనే కార్యక్రమాన్ని ప్రతి ఆదివారం నిర్వహించడం జరుగుతుందని, గ్రంథాలయానికి వచ్చి పుస్తకాలను చదివి జ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. చదవడం ద్వారానే జ్ఞానాన్ని పొందుతారు అన్నారు. వివిధ పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు పత్రికలు నవలలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయని, వాటిని విద్యార్థులు ఉపయోగించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రసాదు, ఇషాద్ వలి, అనంతలక్ష్మి, నాగరత్నమ్మ, విశ్వేశ్వరయ్య మరియు విద్యార్థులు పాల్గొన్నారు.